విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర - వి. కోట: గత వారం రోజులుగా కురుస్తున్న మండూస్ తుఫాన్ ప్రభావంతో మండలంలో వ్యవసాయ, ఉద్యాన, మల్బరీ పంటలు దెబ్బతిన్నాయి. కాగా నష్టపోయిన పంటలను బుధవారం జిల్లా పాలనాధికారి హరినారాయణ సంబంధిత శాఖ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట వచ్చిన జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ తుఫాను బాధితులకు, నష్టపోయిన రైతులకు పభుత్వం సహాయం అందిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట నష్టాల అంచనా వేసి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో తుఫాన్ కారణంగా పెద్ద భరిణే పల్లిలో - 12 ఎకరాల మొక్కజొన్న, పత్ర పల్లి గ్రామంలో బంగాళా దుంప పంటలు, పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నాడు -నేడు పనులు, అనంతరం షికారి కాలనీ ని సందర్శించి వారికి నివేశ స్థలాల కోసం జిల్లా పరిషత్ ఛైర్మన్ తో చర్చించి వారికి పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో కలెక్టర్ వద్దకు వచ్చిన షికారి లతో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల విద్య కోసం పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, ఉచిత భోజన వసతి కల్పించి అమ్మ వడి సైతం అందిస్తోందని మీ పిల్లలను పాఠశాలలో చేర్పించు వారికి విద్య నందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రెసిడెంట్ అమరనాథ్, ఎంపిటీసీ కమలనాథ్, పెద్ద భరినే పల్లి సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ కుమార స్వామి, ఉద్యాన శాఖ అధికారి లక్ష్మీ ప్రసూన, వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి, ఏపివో అశోక్ రెడ్డి, ఆర్. ఐ. మోహన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వైసీపీ యువత అధ్యక్షులుగా బోయనపల్లి రవి

విశాలాంధ్ర - కుప్పం : నియోజకవర్గ వైసీపీ యువత అధ్యక్షులుగా గుడుపల్లి మండలం బోయనపల్లి రవి ని నియమిస్తున్నట్లు చిత్తూరు జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, ఎమ్మెల్సీ భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ ధ్రువీకరణ పత్రాన్ని బోయనపల్లి రవి కి అందజేశారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గ యువత అధ్యక్షులు మాట్లాడుతూ బోయనపల్లి రవి తాను పార్టీ కోసం చేసిన కృషిని గుర్తించి పార్టీ లో నియోజకవర్గ స్థాయి పదవి వైసీపీ యువత అధ్యక్షునిగా నియమించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని అని అన్నారు. పార్టీ బలోపేతానికి పనిచేసేలా నియోజకవర్గ స్థాయి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోయన పల్లి రవి అన్నారు.

మానవత్వం చాటుకున్న సోక్రటీస్ స్కూల్ యాజమాన్యం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని నెమలగుంటపల్లి హరిజనవాడ లో కనీస వసతులు లేక మరుగుదొడ్డి లో నివాసం ఉంటున్న ప్రత్యేక ప్రతిభావంతులైన కుటుంబాలకు దేవలంపేట ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ నిత్యవసర వస్తువులను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ క్రమంలో దుప్పట్లు, టవళ్లు ,చాపలు , స్వెటర్లు, బియ్యం అందజేసారు. గతం లో ఈ అభాగ్యుల దుస్థితి విశాలాంధ్ర లో పతాక శీర్షిక లో ప్రచురించిన విషయం విదితమే. ఎట్టికెలకు అప్పటి అధికారులు స్పందించి పక్కా ఇళ్లు ఇంటి స్థలాలు మంజూరు చేసారు. అయితే పక్కా ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ప్రత్యేక ప్రతిభావంతులు కావడంతో నిర్మాణం చేసుకోలేని పరిస్థితి లో వున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైనా బాధితుల సమస్య తీరని వైనం గా మిగిలిపోయింది. ఈ పరిస్థితి పై సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ స్పందించారు. వీరి గృహ నిర్మాణం విషయమై మండల అధికారుల తో సంప్రదించి తాము అదనపు ఖర్చులు భరించి నిర్మించి ఇవ్వడానికి బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోక్రటీస్ స్కూల్ సిబ్బంది భాస్కర్ రెడ్డి,మహేష్ నాయుడు,రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జగనన్న భూ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర- పాలసముద్రం : నేటి నుండి జగనన్న భూ సర్వే ప్రారంభించనున్నట్లు నగిరి రీ సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు తాసిల్దార్ బాబు అన్నారు బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బందితో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న భూ రక్ష పథకంలో మండలంలో మొదటిగా సింహరాజపురం 516 ఎకరాలు రామకృష్ణాపురం 1100 ఎకరాలు ఆరు టీముల ద్వారా ఈ సర్వే చేయనున్నట్లు వారు తెలిపారు ఇందులో ఒక్కొక్క టీం ఒక రోజుకు 30 ఎకరాలు రీ సర్వే చేయాలని మొదటి నాలుగు రోజులు విలేజ్ బౌండరీ ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. ఈ సర్వే ద్వారా ప్రతి రైతుకు న్యాయం చేకూరుతుందని అన్నారు అదేవిధంగా ఎవరైనా మరణించి ఉన్న వారికి సంబంధించిన భూమిని తమ వారసులు మార్చుకోవాలన్నారు . అదేవిధంగా ప్రతి రైతు రెండు ఫోటోలు ఆధార్ కార్డులు ల్యాండ్ పాస్ బుక్ బ్యాంక్ అకౌంట్ ఆ వీఆర్వోలకు చేర్చాలన్నారు. తద్వారా కొత్త పాసుబుక్కులు వచ్చేదానికి సులభతరం అవుతుందన్నారు. ఈ సర్వే ద్వారా భూ సమస్యలు పూర్తిగా తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు వీఆర్వోలు రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

దంపతులపై దాడికి పాల్పడిన నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - చౌడేపల్లె : ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసినట్లు చౌడేపల్లె ఎస్సై రవికుమార్ పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 5:30 గంటల సమయంలో మండలంలోని ఎ.కొత్తకోట సమీపంలో చౌడేపల్లి రోడ్డులో వెళ్తుండగా వెంకటేష్ అతని భార్య నీలిమను ఎ-1ముద్దాయి మునిగిత్తల యేసు (42) అతనితో పాటు ఎ-2 తోటి నాగరాజ అలియాస్ రాజ (27),ఎ-3 మైసూర్ మునిరాజా అలియాస్ ముని మనీశ్వర (29) అనే వారు అడ్డగించి,బాధితుడు వెంకటేష్ ను చంపాలనే ఉద్దేశ్యంతో కిడ్నాప్ చేసి కట్టితో మరియు రాయితో కొట్టి వెంకటేష్ ను గాయపరిచారు.దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌడేపల్లి పోలీస్ స్టేషన్ నందు 12వ తేదీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.దర్యాప్తులో భాగంగా చౌడేపల్లి సర్కిల్ ఇనస్పెక్టర్ టి.మధుసూధన రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డామన్నారు.కేసును అత్యంత వేగవంతంగా దర్యాప్తు చేసి,ఆధారాలు సేకరించి,నేరస్థులను మంగళవారం చౌడేపల్లి మండలం,దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లి గ్రామం దాదేపల్లి-ఎ.కొత్తకోట క్రాస్ రోడ్డు వద్ద అరెస్ట్ చేయడమైందన్నారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్.ఐ.వెల్లడించారు.కేసును వేగవంతంగా ఛేదించిన ఎస్.ఐ.రవికుమార్,పోలీస్ సిబ్బందిని సిఐ మధుసూదన్ రెడ్డి అభినందించారు.

సమిష్టి కృషితో దుష్టపాలనను సాగనంపాలి:భీమినేని చిట్టిబాబు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రతి ఒకరి సమిష్టి కృషితో రాష్ట్రంలో దుష్టపాలన ను సాగనంపాలని జీడి నెల్లూరు టిడిపి నియోజకవర్గ బాధ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయం ను నూతనంగా ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మండలంలోని మాంబేడు పంచాయితీ లో మాంబేడు ఆది ఆంధ్రవాడ లో ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో కల్లబొల్లి హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి కి వచ్చి రాష్ట్రాన్ని అంధకారంలో కి నెట్టేసారని అన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,లిక్కర్ మాఫియా చెలరేగి పోయి ప్రజల వద్ద దోచుకుంటున్నారన్నారు. ఇష్టానుసారంగా ధరలు పెంచేసి కుటుంబాలను ఆర్థికంగా విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. పార్టీ నిర్మాణం కోసమే తాను పనిచేస్తూఉన్నానని అన్నారు. కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోకనాధ రెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి కిషన్ చంద్,క్లస్టర్ ఇంచార్జి చెంగ్రాలాయ రెడ్డి,జిల్లా వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట రమణారెడ్డి, మాంబేడు యూనిట్ ఇంచార్జి,గ్రామకమిటీ అధ్యక్షుడు మోహన్ యాదవ్,యుగుందర్,సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

విజయ డైరీని అమూల్‌కు అప్పగించడం దుర్మార్గం

ఎన్నికల హామీని తుంగలో తొక్కుతున్న ప్రభుత్వం -నేటికీ లీటర్ కు 4 సబ్సిడీ అమలుకాని వైనం
500 కోట్ల ఆస్తులను 99 కోట్లకే దారాదత్తం చేయడం దారుణం
జిల్లా రైతాంగంతో కలిపి దశల వారీ ఉద్యమం -నాగరాజు, జనార్ధన్ (సిపిఐ)

విశాలాంధ్ర- చిత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారం చేపట్టిన వెంటనే చిత్తూరు విజయ డైరీని పునః ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నేడు గుజరాత్ చెందిన అమూల్ డైరీకి అప్పజెప్పడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి టి.జనార్దన్‌లు విమర్శించారు. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా సహకారంగంలో రైతుల భాగస్వామ్యంతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నటువంటి విజయ డైరీని నేటికీ తెరిపించకపోవడం దారుణమన్నారు. రూ.500 కోట్ల పైగా ఆస్తులున్నటువంటి డైరీని అప్పనంగా గుజరాత్‌కు చెందిన అమూల్ కు 99కోట్లకు అప్పజెప్పడంలో అంతర్యం మేమిటని ప్రశ్నించారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతి లీటరు పాలకు సబ్సిడీ ఇస్తామని ఇచ్చిన హామీ సైతం నేడు అమలకు నోచుకోలేదని విమర్శించారు. విజయడైరీ ప్రారంభించాలని అన్ని రాజకీయ పార్టీలు రైతు సంఘాలతో కలిపి దశలవారీగా ఉద్యమం నిర్వహించదానికి శ్రీకారం చుడతామని నాగరాజు, జనార్దన్ లు పేర్కొన్నారు.

ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన:ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర- పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీకి చెందిన 4 వ వార్డులో " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక నగర్, ఎల్ బి నగర్, బలరాం క్వాటర్స్, రంగాపురం ఏరియాల నందు పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్ పర్యటించడం జరిగింది. ఈ ఏరియాలకు సంబంధించిన 560 ఇళ్ల వద్దకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు,చేస్తున్న అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. గృహాల వారీగా ప్రజలకు లబ్ది చేకూరిన వివరములు పొందుపరిచిన బుక్ లెట్ ను అందించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వార్డులో ఏవైనా సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెలిపినచో వెంటనే అక్కడికక్కడే ఆ సమస్యలను అధికారులకు చెప్పి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా కమల్, కిరణ్,టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎన్ జాఫర్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహల్లాద, మండి సుధా, బి ఆర్ సి కుమార్, హైదర్, రహీం ఖాన్, మున్నా, హేమంత్,రవి,నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, కోదండ రామయ్య,ప్రసాద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపుగా వినియోగించాలి:జెసి

విశాలాంధ్ర- చిత్తూరు : నిత్యవసర వస్తువుల వలె విద్యుత్తు అత్యవసర వస్తువులాగా మారిందని విద్యుత్తును పొదుపుగా వాడుకుంటే భావితరాలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని చిత్తూరు జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఉదయం చిత్తూరులోని కట్టమంచి చెరువు వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద జాతీయ పొదుపు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు ఇబ్బందికర పరిస్థితులు లేకుండా విద్యుత్తును ఉపయోగించుకోవాలి అంటే మనం విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి అని అవసరమైనంత వరకు విద్యుత్తును వాడుకోవాలని పొదుపు చాలా అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా జిల్లాకు చెందిన మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్ శాఖ మంత్రిగా అంతరాయం లేని విద్యుత్ ను గృహాలకు ఇవ్వడం జరుగుతోందని, అదేవిధంగా వ్యవసాయ సర్వీసులకు తొమ్మిది గంటలు నిరంతరాయంగా ఇస్తూ ఉండడం జరుగుతుందని అయినా పొదుపుగా వాడుకుంటే భావితరాలకు ముప్పు లేని విద్యుత్తును అందించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీహరి తో పాటు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసిపి పరిశీలకులు వల్లివేడు పృధ్విరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం పరిశీలకులుగా నియమితులైన వల్లివేడు పృధ్వి రెడ్డిని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నేత రూపేష్, మాజీ వైస్ సర్పంచ్ సురేంద్ర, సుబ్బరాజు, నరసింహులు రెడ్డి, రామ్మూర్తి ,బాబు తదితరులు ఉన్నారు.

వాహనాల వేలం ద్వారా రూ.2.68 లక్షల ఆదాయం

విశాలాంధ్ర - చౌడేపల్లె : చిత్తూరు జిల్లా,పుంగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఎక్సైజ్ మరియు నాటుసారా అక్రమ రవాణా,విక్రయాల కేసులలో సంబంధించి 17 ద్విచక్రవాహనాలు,3 ఆటోలకు జిల్లా ఎస్.ఐ ఉత్తర్వుల మేరకు,పుంగనూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో మంగళవారం సాయంత్రం బహిరంగ వేలము నిర్వహించగా,అందులో 15 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలు వేలంలో అమ్ముడుపోయాయని పోలీస్ అధికారులు వెల్లడించారు. సదరు వాహనములు బహిరంగ వేలంలో 2,27,400/- రూపాయలకు అమ్ముడు పోయాయని, ఇందులో జీఎస్టీతో కలిపి ప్రభుత్వానికి రూ.2,68,332 రూపాయలు ఆదాయం సమకూరిందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ సీఐ మధుసూదన్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం.గంగిరెడ్డి, ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది,వేలంపాటదారులు పాల్గొన్నారు.

ఆటో స్టాండుకు స్థలం కేటాయించండి

-శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులు వినతి

విశాలాంధ్ర-చంద్రగిరి: నిరుద్యోగులైన మేము ఆటోలు నడుపుకుంటూ శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఆటో యూనియన్ గ 2003న రిజిస్ట్రేషన్ చేసుకుని చంద్రగిరి నుండి ఐయితేపల్లి కి ప్యాసింజర్లను తరలిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాము. ప్రస్తుతం ఆటో స్టాండ్ స్థలంలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం బస్సు షెల్టర్ని ఏర్పాటు చేయటంతో ప్రస్తుతం ఆటోలు నిలుపుకోవడానికి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కనీసం ఒక్క ఆటో నిలుపుకోవటానికైనా స్థలం కేటాయించాలని చంద్రగిరి పంచాయతీ ఈవోకి విన్నవించుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. పోలీసులు సహకరిస్తే మాకు ఒక్కఆటో నిలుపుకోవటానికి స్థలం సుగమనం అవుతుందన్నారు. బుధవారం చంద్రగిరిలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆటో యూనియన్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి తొందరలో వీరికి స్థలం కేటాయించాలని పోలీసులకు సూచించారు.

తోటి వేషంతో ఆలరించిన భక్తులు

విశాలాంధ్ర కార్వేటినగరం: కార్వేటినగరం గంగజాతరను పురస్కరించుకుని బుధవారం మొక్కులున్న భక్తులు వేసిన తోటి వేషకం పలువురిని ఆకట్టుకుంది. తూర్పు వీధికి చెందిన విశ్రాంతి ఆర్టీసీ డ్రైవర్ సుబ్రమణ్యం రాజు, వైఎస్సార్సీపీ పట్ల అధ్యక్షుడు శివప్రకాష్ మొదలియార్, ధనశేఖర్ మొదలియార్, కర్ణం చంద్రశేఖర్ లు కలసి తోటి వేషకాలతో గ్రామ వీధుల్లో తిరుగుతూ జాతర చాటింపు వివరాలను వెల్లడిస్తూ దండోరా వేశారు. అనంతరం శ్రీబంగారమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధ్యక్షుడు కే.ప్రసాద్ వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు రంగనాథమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్పిళ్లై పలువురు పాల్గొన్నారు.

మహిళా మార్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- చంద్రగిరి : మహిళలు ఆర్థిక స్వలాభమే ధ్యేయంగా పనిచేసి, అన్ని రంగాల్లో ముందుండి ప్రతిభ చాటాలని తిరపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో కలసి ఆయన ఈరోజు వైయస్సార్ మహిళా చేయూత మార్ట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని, శక్తి వంచన లేకుండా కృషి చేస్తే అన్ని రంగాలలో రాణించవచ్చునన్నారు. తిరుపతి జిల్లాల్లో మొదటిసారిగా మహిళా మార్ట్ ప్రారంభిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మిగిలిన పట్టణాలలో కూడా మహిళ మార్ట్ లను ప్రారంభిస్తామన్నారు. మహిళా మార్ట్ లలో వస్తువులు కొనుగోలు చేస్తే వస్తువులలో నాణ్యత బాగుంటుందని, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో వస్తువులను విక్రయిస్తారన్నారు. ప్రైవేట్ మార్టలతో పోల్చితే, ఇక్కడ అత్యాధునిక వస్తువులు అతి తక్కువ ధరలకు లభిస్తాయన్నారు. వీటిని వినియోగదారులు వినియోగించుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో చంద్ర గిరిమండల ప్రజాప్రతినిధులుఅధికారులు ద్వాక్రామహిళలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ స్కిల్ డెవలప్ మెంటు కార్పరేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజానాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అకౌంట్ ఎగ్జిక్యూటివ్ (ఖాతా నిర్వాహకుడు), కలంకారీ ఆర్టిస్ట్ అనే రెండు కోర్సుల్లో ఈ శిక్షణ ఉంటుందన్నారు. అకౌంట్ ఎగ్జిక్యూటివ్ కు మూడు నెలలు పాటు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కోర్సులో చేరడానికి 18 సంవత్సరాలు వయసు పూర్తయి ఇంటర్ సీఈసీ, ఏదైనా డిగ్రీ చదివి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇక కలంకారీ ఆర్టిస్ట్ కోర్సులో రెండు నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ కోర్సులో చేరడానికి 18 ఏళు వయసు పూర్తయి చదవడం, రాయడం తెలిసి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాసు పుస్తకం, బయోడేటా, రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. శిక్షణలో చేరిన వారికి ఉచిత బస్ పాసు సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి తప్పకుండా ఉపాధి అవకాశం కల్పిస్తారని నాగరాజానాయుడు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7989509540 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

గ్రామపంచాయతీ 2023-24 అభివృద్ధి ప్రణాళిక



విశాలాంధ్ర -ఏర్పేడు : మండలంలో ఏర్పేడు ఎంపీడీవో సమావేశ మంది రంలో మండల ఎంపీపీ పొన్నూరు గీత అధ్యక్షతన గ్రామపం చాయతీ 2023-24 అభివృద్ధి ప్రణాళిక పై నిర్వహిం చడమైనది ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలం ఇంచార్జ్ గున్నేరు కిషోర్ కుమార్ రెడ్డి మరియు ఎంపీపీ పొన్నూరు గీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు గ్రామ స్వరాజ్ పోర్టల్ లో సమ్మేళతము చేసి రాష్ట్ర ప్రభుత్వం పథకాల అనుసంధానంతో ఈ సంవత్సరం నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయవలసిందిగా ఆవశ్యకతను అందరిపై ఉన్నదని పలు శాఖల అధికా రులకు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ పిఆర్‌డి బాలసుబ్ర మణ్యం రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధిపై అందరు భాగస్వా మ్యం ఉత్సా హం చొరవ ఎంత అవసరమని గ్రామీణ ప్రజల ముఖ్య అవస రాలైన రక్షిత మంచినీరు పారిశుధ్యం అంతర్గత రహదా రులు ప్రాథమిక విద్య ప్రాథమిక ఆరోగ్యం పౌష్టికాహారం వ్యవసాయం పశుపోషణ నీటి వన రుల సంరక్షణ సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలు శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి బాలసుబ్రమణ్యం రెడ్డి మండల వైద్య అధికారి ,ఐసిడిఎస్ సూపర్వైజర్, ఆర్డబ్ల్యుసిఏఈ, వెటర్నరీ డాక్టర్, వైస్ ఎంపీపీ శ్రీనివా సులు సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నల్లపాలెం శివయ్య పలుశా ఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: వైకాపా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం మతు కు వారి పల్లె, వెంకట దాసరి పల్లె, దిగుపోకల వారి పల్లి సచివాలయ పరిధిలో బుధవారం వైసిపి నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని నూతనంగా గ్రామ సారథులను నియమిస్తున్నామని అన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో గ్రామ సారథులు, సచివాలయ క్లస్టర్ల కన్వీనర్లను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ప్రతాప్ రెడ్డి, లక్ష్మీ దామోదర్, నాగమ్మ కోదండ,పోకల ఉమాదేవి గంగయ్య, సరోజమ్మ చంగల్ రాయులు, ఎంపీటీసీలు పోకల చంద్ర, మతుకు ఉషా రాణి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, వెంకట రెడ్డప్ప, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

రీ సర్వేతో అక్రమాలకు అడ్డుకట్టు

విశాలాంధ్ర -కార్వేటినగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మంకంగ తీసుకొచ్చిన రీసర్వేతోనే ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని మండల తహసీల్దార్ అమర్నాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొల్లాగుంట గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం నిర్వహించిన భూ సర్వేను, నేడు జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా రీ సర్వే చేయించుకోవాలని సూచించారు. భూములు ఆక్రమ ణలకు గురికాకుండా భూ రీ సర్వేతో అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. భూ రీ సర్వే వల్ల ఎఫ్ఎంబీ, అడంగల్, వన్బీ కలసి ఒకే మ్యాప్లో వస్తుందని, అదే కాకుండా ఎల్పీ ఎంలో క్యూఆర్ స్కేనర్ ఉండటం వల్ల భూమికి సంబంధించి వివరాలు అందులో పొందుపరిచి ఉంటుందన్నారు. దీని వల్ల రైతులకు మేలు కలుగుతుందని చెప్పారు. ప్రతి రైతు సహకరించి వారి యొక్క పరిధిలో ఉన్న భూమిని విలేజీ సర్వేయర్ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లీలావతి, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి. మండల సర్వేయర్ సురేష్బాబు, వైఎస్సార్సీపీ నాయకుడు గాంధీ, కార్యదర్శి కేశవులు, రైతులు పలువురు పాల్గొన్నారు.

నాటు సారా ఊట ధ్వంసం



విశాలాంధ్ర- పాలసముద్రం : మండలంలోని రాయలపేట పంచాయతీ గంకొండ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో బుధవారం పెద్దపంజాణి ఎస్సై స్వర్ణ తేజ పోలీస్ సిబ్బంది నాటు సారా ఊట పై ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించా మనీ ఆమె అన్నారు. ఆమె మాట్లాడుతూ గమకొండ గ్రామం అటవీ ప్రాంతంలో తమకు ముందస్తు సమాచారం మేరకు బుధవారం ఉదయం నాటు సారా ఊట తమ పోలీస్ సిబ్బందితో కలసి దాదాపు 250 లీటర్ల సారా ఊట ను ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు నాటు సారా తయారు చేసేవారు పోలీసులు వస్తారని సమాచారం తెలుసుకొని పరారైనట్లు ఆమె తెలిపారు అనంతరం మాట్లాడుతూ మండలంలోని ఏ ప్రాంతంలోనైనా నాటు సారా తయారు చేసినట్ల తమ దృష్టికి సమాచారం వస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఆమె అన్నారు అలాగే కర్ణాటక మద్యం తరలించిన అమ్మిన ప్రజలు తమ దృష్టికి తెస్తే వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర- పలమనేరు : రూరల్ మండలంలోని కల్లాడు గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రమును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురలీకృష్ణతనిఖీ చేశారు.అనంతరం రైతు భరోసా కేంద్రంలో రిజిస్టర్ తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రంలో పంటల గురించి సమీక్షించారు.వరి మొక్కజొన్న పంటలు మాండూస్ తుఫాను కారణంగా దెబ్బతినడంతోపాటు నష్ట నివారణ రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అన్నపూర్ణాదేవి, ఏవో సంధ్యా, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విశాలాంధ్ర- పాలసముద్రం : విద్యార్థులకు నాణ్య మైన భోజనం పెట్టా లని ఎంపీడీవో విద్యా వతి అన్నారు బుధ వారం నాడు పాల సముద్రం పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలలో జగనన్న గోరుముద్ద ఒకటని ఈ పథకం ద్వారా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన శుభ్రమైన భోజనం అందించాలన్నది ఈ పథక ముఖ్య ఉద్దేశం ఉన్నారు. అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం పెట్టాలన్నారు ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్ విస్తరణ అధికారి రమేష్ బాబు హెచ్ఎం పూర్వాని పాల్గొన్నారు.

కార్వేటి నగరంలో గంగమ్మ జాతరకు చాటింపు

విశాలాంధ్ర -కార్వేటినగరం : కార్వేటినగరం గంగమ్మ జాతర ఈనెల 20,21, వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి గంగ జాతర చాటింపు వేశారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పిండి దీపాలతో నైవేద్యం ఏర్పాటు చేశారు. చాటింపుతో వేషాలు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఆదివారం నుంచి గ్రామ వీధుల్లో బంగారమ్మ కు కర్పూర హారతులు ఇవ్వడం జరుగుతుంది. జాతరకు విస్తృత ఏర్పాటు చేసినట్లు ఆలయ అధ్యక్షులు పేర్కొన్నారు. కార్వేటి నగరంలో సంస్థానదీసుల కాలము నుంచి కార్వేటి నగరంలో డిసెంబర్ మాసంలో గంగ జాతర ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత గ్రామాల ఏర్పాటే లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: క్యాన్సర్ రహిత గ్రామాల ఏర్పాటే లక్ష్యంగా రాస్-టాటా స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని రాస్ డైరెక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కత్తెరపల్లి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు రాస్-టాటా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత రెడ్ బస్ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ కుప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రాస్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ దైనందిక జీవితంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి,లక్ష్మీపతి, అన్బళగన్, భారతి, ప్రేమకుమారి, వైఎస్సార్సీపీ నాయకులు లోకనాధనాయుడు,పద్మనాభరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, లక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న హైకోర్టు కేసులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

జిల్లాలో రీ సర్వే ప్రక్రియ వేగవంతం కావాలి : జిల్లా కలెక్టర్

క్షేత్ర స్థాయి పి.ఓ.ఎల్.ఆర్ పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించిన కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలోని వివిధ కోర్టులలో, హైకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసులు, కంటెంప్ట్ కు రాకుండా కేసులపై దృష్టి సారించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్.డి.ఓ.లను, తహశీల్దార్లను జిల్లా కలెక్టర్ కే. వెంకటరమణ రెడ్డి గారు ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో రీ సర్వే వేగావంతానికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి అధికారులు, ఆర్.డి.ఓ లు, తహశీల్దార్లు కలెక్టరేట్ రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ న్యాయవాదులతో సంప్రదించి సకాలంలో కౌంటర్ ఫైలింగ్ లు చేయాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పోర్టల్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రతి రోజు అధికారులు తమ పరిధిలోని కేసులను పరిశీలించి కంటెంప్ట్ కు రాకుండా నివేదికలు ప్రభుత్వ న్యాయవాదికి అందించే విధంగా ఉండాలని ఆదేశించారు. కేసులకు సంబంధించి కోర్టు ఉత్తర్వులకు అప్పీల్ వెళ్ళుటకు అవ కాశం ఉందా లేదా అమలు చేయాల్సి ఉంటే సకాలంలో అమలు చేయాలని తెలిపారు. రెవెన్యూ సమస్య లతో వచ్చే ఫిర్యాదుదారులకు సకాలంలో స్పందించి వారికి పరిష్కారం చూపాలి అని సూచిం చారు. ఎప్పటికప్పుడు అప్రమత్తతో వ్యవహరించి కోర్టులో ఫైల్ చేయాల్సిన ప్రతులు ఫైల్ సంబంధిత జీపి లతోను, కలెక్టరేట్ తోను సమన్వయం చేసుకుంటూ కేసు కౌంటర్ ఫైల్ అయ్యేలా చూడా లని, అయ్యిందా లేదా అని కూడా తప్పకుండా కన్ఫర్మ్ చేసుకోవాలని అన్నారు. రీ సర్వేకు సంబంధించి భూ రికార్డుల స్వచ్చీకరణఎఫ్-పొలార్ క్షేత్రస్థాయిలో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) జిల్లాలో 1051 గ్రామాలకు గానూ ఇప్పటివరకు 69 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయగలిగామని మిగిలిన గ్రామాలలో ప్రీ డ్రోన్ సర్వే, గ్రౌండ్ ట్రూథింగ్, నోటీసు 19 వంటివి చేపట్టాలని అన్నారు. ఏకకాలంలో మిగిలిన గ్రామాలలో రీ సర్వే చేయడానికైనా సిద్ధంగా ఉండాలని అందుకోసం గూగుల్ ఎర్త్ , జియో ట్యాగింగ్ వంటివి వేగవంతం చేయడానికి నేడు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామ సర్వేయర్, వి ఆర్ ఓ, వి ఆర్ ఏ ఇద్దరుతో టీం లు ఏర్పాటు చేసుకుని రోజుకు వారి సామర్థ్యాన్ని క్షేత్ర స్థాయి స్థితిగతులను బట్టి 30 నుండి 40 లేదా అంత కంటే ఎక్కువ ఎకారాలు కేటాయించి గ్రామంలోని అన్ని సర్వే నంబర్లను సర్వే చేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. రీ సర్వే సమయంలో సర్వే చేస్తున్న భూమికి సంబంధించి ముందుగా చుట్టు పక్కల భూముల సర్వే నంబర్ల గల యజమానులకు నోటీస్ లు అందచేసి సర్వే చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. జయరాములు, జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు కనకనరసా రెడ్డి,రామారావు, రోజ్ మాండ్, కిరణ్ కుమార్, వివిధ మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం రూ.20వేలు చెల్లించాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర- చిత్తూరు : మాండూస్ తుపాను వలన జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని తక్షణ సహాయం గా ఎకరాకు 20వేల చొప్పున ఆర్థిక సహాయం గా అందిచాలని ఎపి రైతుసంఘం అధ్యక్ష, కార్య దర్శులు టి.జనార్ధన్,,కె.మునిరత్నంనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం లో పరిపాలనా అధికారి కి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తుపాను కారణంగా జిల్లా లో వరి,కంది,మిరప పప్పు ధాన్యాలతో పాటు,, ఉద్యానవన వంటలు సైతం 1000ఎకరాలకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పంటల బీమా పథకాన్ని సైతం సక్రమంగా అమలు చేయడం లేదని, ప్రయివేటు కంపెనీ లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తుపాను నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రతినిధి బృందం పరిశీలనకు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్ర మంలో యస్, నాగరాజు,, రఘు, గౌరి,కుమారి తదితరులు పాల్గొన్నారు.

బండారుపల్లిలో ఇదేం కర్మ మన రాష్టానికి

విశాలాంధ్ర - ఏర్పేడు: మండలంలోని బండారుపల్లి గ్రామంలోబ్రాహ్మణ వీధిలో రాష్ట్ర కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డివారి గురువారెడ్డి బూత్ కమిటీ కన్వీనర్ మరియు సెక్షన్ ఇన్చార్జిలతో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళల్ని వృద్ధుల్ని యువకుల్ని అన్ని వర్గాల ప్రజల్ని కలిసి ఈ మూడున్నర సంవత్సరం వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో వ్యక్తిగతంగా తెలియపరుస్తూ నిరుద్యోగ సమస్య మీద అడ్డగోలు నిత్యవసర ధరల మీద మద్యపానం మాదక ద్రవ్యాలు పెచ్చుమెరడం మీద కుంటుపడిన అభివృద్ధి ఇసుక మాఫియా మీద తాగునీటి సమస్య అవినీతిపై మహిళల భద్రతపై కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు పెంపుదలపై రోడ్లు దెబ్బతిన్న అంశాలపై స్థానిక సంస్థలు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంపై రాజధాని మూడుముక్కలాటాడుతూ రాజకీయాలు చేయడంపై నిలకడలేని పాలనపై వారి యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని ఫార్మేట్లో నింపుతూ 9261292612 నెంబర్ కి మిస్డ్ కాల్ చేయిస్తూ అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ అదేవిధంగా గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఏ విధంగా అభివృద్ధి సంక్షేమం జరిగిందో వారికి వివరిస్తూ ఆనాడు ఉన్నటువంటి చంద్రన్న బీమా అన్న క్యాంటీన్లు చంద్రన్న పెళ్లి కానుక మరి పేద ప్రజలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల్ని నియోజకవర్గంలో ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించిన విషయాల్ని ఏర్పేడు దగ్గరలో ఐఐటి ఐసర్ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడినటువంటి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వం అని తెలియపరచడమైనది మరి వివిధ అంశాలపై వారి అభిప్రాయాల్ని సేకరించడమైనది వై సి పి ప్రభుత్వంలో మార్పు రావాలని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం అయినద ఈ కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి సుబ్రహ్మణ్యం శంకర్ రెడ్డి సెక్షన్ ఇంచార్జిలు సుబ్బారెడ్డి మునిరత్నం నాగరాజా ముని కృష్ణారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు.

సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో షష్టి పూజలు

విశాలాంధ్ర - కార్వేటీనగరం : కార్వేటి నగరం స్కంద పుష్కరిణి సమీపంలోని కుమారగిరి కొండపై వెలసి ఉన్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో బుధవారం ఉదయం షష్టి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా వివిధ గ్రామాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొని మొక్కు బడులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు కుమార్ ఆచారి, పయని రెడ్డి, కుప్పా రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి బహుమతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండల పరిధిలోని కమ్మనపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న జయలక్ష్మీ జిల్లాస్థాయి గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలలో విజయవాడలో బుధవారం జరిగిన కళా ఉత్సవాల్లో శాస్త్ర సంగీతం పోటీలలో రాష్ట్రస్థాయిలోనే మూడో బహుమతి పొందడం జరిగింది.ఆ విద్యార్థికి ప్రిన్సిపాల్ అనిత మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

చెక్ పోస్టులు తనిఖీ చేసిన టాస్క్ ఫోర్సు ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : టాస్క్ ఫోర్సు ఎస్పీ కే. చక్రవర్తి గత రెండు రోజులుగా చెక్ పోస్టులను తనిఖీ చేశారు. రంగంపేట, తలకోన. ఆంజేయపురం చెక్ పోస్టులను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న లోటుపాట్లను అడిగి తెలుసుకు న్నారు. శ్రీవారిమెట్టు వద్ద స్మగ్లర్ల రాకపోకల వివరాల గురించి స్థానికులతో మాట్లాడారు. పలు ప్రాంతాల్లోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్దకు వెళ్లారు. ఫీల్డ్ ఆపరేషన్‌లో జరుగుతున్న విధానాలు, వాటి మార్పులు చేర్పులపై అటవీ సిబ్బందితో చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని పాత నేరస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ చార్జి తీసుకున్న తరువాత స్థానిక పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు ఫీల్డ్ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఎర్రచందనం పరిరక్షణకు కార్యాచరణ గురించి వివిధ శాఖల అధికారులతో చర్చించినట్లు తెలిపారు. చెక్ పోస్టుల వద్ద స్కానర్లు ఏర్పాటు చేయడానికి ఎడీజీపీ రవిశంకర్ సుముఖంగా ఉన్నారని తెలిపారు. దీనిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. వీటిని పరిశీలిం చేందుకు పోర్టులకు వెళ్లనున్నట్లు తెలిపారు. త్వరలోనే పొరుగు రాష్ట్రాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

విశ్వంలో ఉచిత మిలిటరీ స్కూల్స్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం విద్యా సంస్థలలో ఈ నెల 16వ తారీఖున శుక్రవారము ఉదయం 9: 00 గంటలకు ఉచిత రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత మరియూ కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. 6 మరియు 9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో డిసెంబర్ 18వ తేదీన నిర్వహించు ప్రవేశపరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ వరంగా లోపాలను సరిదద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ నమూనా పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదన్నారు, నమూనా పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డ్) జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం9399976999, 8688888802 / 03 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణపై అవగాహన సదస్సు: ఏపిఎం

విశాలాంధ్ర- పెళ్లకూరు : మండలంలోని శిరసానంబేడు జడ్పీ హైస్కూల్ నందు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిఎం ముని రాజా గారు హాజర య్యారు. జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ శేషచంద్ర మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లలు అప్రమత్తంగా ఉండాలి పలు జాగ్రత్తలు తీసుకోవాలని . శేషాచంద్రా తెలియజేశార. ఏపీఎం మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలు కూడా సమాన హక్కు ఉన్నదని తెలిపారు. గుడ్ డెసిషన్ బాడ్ డెసిషన్ పై అవగాహన కలిగి ఉండాలి. పిల్లలందరూ మంచి అలవాట్లు నేర్చుకోవాలని మంచి నిర్ణయాలు తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సిసి కృష్ణయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో . శేషాచంద్రా, ఏపిఎం మునిరాజా, మహిళా పోలీస్ స్నేహ కళ్యాణి, సిసి కృష్ణయ్య, వివో ఏ కృష్ణవేణి, వివో ఏ సుబ్బలక్ష్మి, టెన్త్ 10,9,8 వా తరగతి ఆడపిల్లలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన దూరవిద్య పరీక్షలు

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని హెచ్ఎం డిగ్రీ కళాశాల నందు గత నాలుగు రోజులుగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన దూరవిద్య పరీక్షలు ప్రశాంతంగా ముగిసినాయి యూనివర్సిటీ నియమా నిబంధనాల లకు ప్రశాంతంగా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ సయ్యద్ జమాల్ బాషా తెలిపారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని కానూరు గ్రామంలో మిరప చెట్లు నాటడం జరిగింది.మాండూస్ తుఫాన్ దెబ్బకి మిరప రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు అది తెలుసుకొని నెలవల సుబ్రహ్మణ్యం రైతుల వేసిన మిరప పంట దగ్గరకు వచ్చి చూసి మిరప పంట 75% దాకా దెబ్బతిన్నదని గుర్తించి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలియజేశారు. మిరప పంట కాదు వరి కూడా చాలావరకు దెబ్బతిన్నట్టు నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వరి రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలు వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వం రైతులను కాపాడాలని నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, వేలూరు రమణయ్య, నెలవల ప్రసాద్, ప్రసాద్ నాయుడు, వేంపల్లి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొనడం జరిగింది.

నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలో మండూస్ తుఫాను కారణంగా ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందిస్తామని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మరియు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు బుధవారం మండలంలో పర్యటించిన సందర్భంగా మండల పరిధిలోని గోరివిమాకులపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీని వాస్ సుమారు రెండు ఎకరాల్లో సాగు చేసిన బంగాళదుంప మరియు మొక్క జొన్న పంట లను పరిశీలించారు అనంతరం కెంపసముద్రం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కి చెందిన రెండు ఎకరాల్లో దెబ్బతిన్న మొక్క జొన్న పంటను పరిశీలించారు మండలంలో 2.80 హెక్టార్ల వరి, 16.80 హెక్టార్ల మొక్క జొన్న మొత్తం 16 గ్రామాలలో 18.80 హెక్టార్లలో పంటలు దెబ్బతి న్నాయని మండల వ్యవసాయ అధికారిణి అమృత కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మునిసిపల్ చైర్మన్ డా. సుదీర్, తహసిల్దార్ సురేష్ బాబు, ఎంపిడిఓ రాధాకృష్ణ, ఎం పి పి సుబ్రహ్మణ్యం,జెడ్పిటిసి నితిన్ మండలవిద్యాశాఖాధికారిమహబూబ్ బాషా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, మరియు బైపరెడ్ల పల్లి పంచాయతీ సర్పంచ్ఆనంద్,మండల వైసీపీ అధ్యక్షుడుబాబురెడ్డి,కోకన్వీనర్‌చంద్రారెడ్డి,అధికారులు,ప్రజాప్రతినిధులు,తదితరులుపాల్గొన్నారు.

శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడీ రోడ్ లో ఉన్న శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సేవ విభాగం విద్యార్థులు జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నస్వామిపల్లె లో వున్న జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవ విభాగం విద్యా ర్థులు మనకు ఉన్న ఇంధన వనరులు ,వాటిల్ని ఎలా ఉపయోగించుకోవాలి మరియు వాటిల్ని ఎలా పరిరక్షించుకోవాలి అనే అంశం మీద స్కూల్ విద్యార్థులకు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యా ర్థులు చెప్పిన అంశం మీద స్కూల్ విద్యార్థులు ఎంతో ఆశక్తి ప్రదర్శించి వాళ్ళకి ఉన్న అనుమా నాలు ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు. శ్రీరామ కళాశాల లో పోస్టర్ ప్రెసెంటేషన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిలుగా జె యెన్ టి యూ, అనంత పురం కళాశాలకు చెందిన డా.ఎస్. చంద్రమోహన్ రెడ్డి, మరియు డా.జి. మమత హాజరై ఉత్తమ ప్రెసెంటిషన్ కనబరిచిన వారికి బహుమతులు అందచే శారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి ,డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి , మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి , ప్రిన్సి పాల్ డా.కె.జయచంద్ర, జాతీయసేవవిభాగంకన్వీనర్ యెస్. చక్రి,శ్రీధర్, వివిధ విభగాది పతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవిఎస్ఎస్‌సి డిగ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: శ్రీ.వి. యస్. యస్. సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుపబడింది. దీనికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధుబాబు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంధన సామర్థ్యం, దాని పరిరక్షణపై అవగాహన నేటి తరం కల్గి ఉంటేనే అది భావితరాలకు తెలుస్తుందని పేర్కొన్నారు. సీనియర్ అధ్యాపకులు . శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంధన వృధా - జాతికి వృధా - మనం శ్రమించలంటే శక్తి అవసరం. ఏ వస్తువు పనిచేయాలన్న దానికి తగిన ఇంధనం కావాలి. అందుకే ఇంధనాన్ని పొదుపు చేయవలసిన ఆవశ్యకతను అందరి మీదా ఉందన్నారు. ఫిజిక్స్ విభాగ అధిపతి డాక్టర్ రాజ మాట్లాడుతూ ఇంధనాలు కనుక వృధా చేస్తే అవి రాబోయే తరాలకు దొరకకుండా పోయే అవకాశం ఉంది. అందుకే ఇంధనాన్ని పొదుపు చేయమని చటి చెప్పడనికి డిసెంబర్ 14వ తేదిన జాతీయ ఇంధన పొదుపు దినత్సవంగా గుర్తించి, ఇంధన పొదపు ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. ఈ సంధ్భంలో గొదపత్రిక పోటీలలో విజేయాలకు బహుమతులను ప్రదానం చేశారు. డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులు హర్షవర్ధన్, మధన్ తయారు చేసిన సోలార్ సైకిల్ చూపులను ఆకట్టుకుంది. ఈ సందర్బంలో వాళ్ళ ఇద్దరని అధ్యా పకులు అభినందించారు. కార్యక్రమం చివరన డాక్టర్.జె.సుబ్రమణ్యం వందన సమర్పణ గావిం చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. వరప్రసాద్, ఇతర అధ్యాపకులు మరియు అధపకేతర సిబ్బద్దంది పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి

విశాలాంధ్ర -వెంకటగిరి: ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాం లో భాగంగా 17వ వార్డు వెంకటగిరి టౌన్ నందువెంకటగిరి నియోజకవర్గం టౌన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కురుకొండ్ల రామకృష్ణ సూచనల మేరకు వెంకటగిరి టౌన్ టిడిపి అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర ఆధ్వర్యంలో17వ వార్డు ఇన్చార్జి మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంకు ఆనంద్ అధ్యక్షతన ఇదేమి కర్మ మన రాష్ట్రానికిప్రోగ్రాంటౌన్ టిడిపి అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్.మాట్లాడుతూజగన్ నాలుగు సంవత్సరాల పాలనలో ఏపీని క్రైమ్ కి అడ్డగా మార్చిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారుమన రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా జరుగుతుంది దీనివల్ల యువత పెడదారి పడుతున్నారుఈ కార్యక్రమంలోతిరుపతి పార్లమెంటు కార్యనిర్వాక కార్యదర్శి పులికొల్లు రాజేశ్వరరావు గారు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు తిరుపతి పార్లమెంటు కార్యదర్శి అవ్వరు సత్యనారాయణమాజీ అధ్యక్షులు మంకు ఆనంద్తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాపూర్ సుధాకర్మాజీ కౌన్సిలర్ కొప్పరపు చెంగారావునియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మతిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ నిడిగంటి రవి, టౌన్ యువత పేరు బోయిన సుబ్బారావు ఎస్.కె గౌస్ బాషా, రఫీ, గోపాల్, విష్ణు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట ఉపాధ్యక్షులు శ్రీ.కల్లూరు జాన్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర -వెంకటగిరి: ఈనెల 7,8 తారీకులలో ఒంగోలు నగరంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో నూతన కమిటీ నాయకత్వంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా. కల్లూర్ జాన్ ఎన్నికైనారు వెంకటగిరికి చెందిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ.కల్లూరు జాన్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం ఈసందర్భాన్ని పురస్కరించుకొని వెంకటగిరి మున్సిపాలిటీకి చెందిన మున్సిపల్ , ఇంజనీరింగ్ విభాగం వారు, శానిటేషన్ విభాగం వారు కార్యాలయ సిబ్బంది. బుధవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కనగల రోడ్లు భవనాల అతిథి గృహ ఆవరణలో "ఆత్మీయ సత్కారం" జరిగినది కావున మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బ ంది, బిల్ కలెక్టర్లు, శానిటేషన్ విభాగం కార్మికులు కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరుజన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్నటువంటి ప్రభుత్వం ఇంకా పర్మినెంట్ చేయకుండా పోవడం బాధాకరమైన విషయం కరోనాకాలంలో చనిపోయిన కార్మికులకు 50 లక్షలు ఎక్స్ కేజీ ఇస్తామ న్నటువంటి ప్రభుత్వం నేటికీ ఇవ్వకుండా పోవడం కార్మిక కుటుంబాల్ని ఆదుకోకుండా పోవడం బాధాకరమైన విషయం అదే విధంగా .సి.పి.ఎస్. విధానం రద్దు చేస్తామన్నారు నాలుగు సంవ త్సరాలు 4 "సం అవుతున్న కూడా నేటికీ ఆ మాట లేదు .పాత ని అమలు చేయాలి .కార్మి కులకు151 ప్రకారం హరియర్స్ వెంటనే చెల్లించాలి బకాయిలు వెంటనేకార్మికులు ఖాతాలోకి జమ చేయాలి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి 6 వెంటనే ఇవ్వాలన్నారు.

వైభవంగా ఏడుగంగల జాతర

- భక్తజన సంద్రమైన శ్రీకాళహస్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలో ఏడుగంగల జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం భక్తజన సంద్రమైంది. ఆట, పాటలతో అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. అర్ధరాత్రి తరువాత అమ్మవార్ల నిమజ్జన కార్యక్రమం పూర్తయింది. జాతరలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సాధారణంగా ఎక్కడైనా వేసవి కాలంలో గంగ జాతరలు నిర్వహిస్తారు. అయితే ఎక్కడా జరగని విధంగా శ్రీకాళహస్తిలో డిసెంబరు మాసంలో ఏడుగంగల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఏడుగురు అమ్మవార్లకు ఒకేరోజు జాతర జరపడం ఇక్కడి విశేషం. పట్టణంలోని ఏడు ప్రాంతాలకు చెందిన గంగమ్మలు ఒకచోటుకు చేరి ఊరేగింపుగా సాగడం... తిరిగి అమ్మవార్లు ఒకచోటుకు చేరి నిమజ్జనం జరగడం వాయులింగేశ్వరుని క్షేత్రంలో ఎంతో సంబరంగా సాగుతుంది. ఈ వేడుకలు ఎన్నో తరాలుగా జరుగుతున్నాయి. ఏడు గంగల జాతరను పురస్కరించుకుని పెండ్లిమండపం, భేరివారిమబండవం, పూసలవీధి, సన్నిధివీధి, బ్రాహ్మణవీధి, గాంధీవీధి, కొత్తపేట ప్రాంతాల్లో అమ్మవారిని కొలువు దీర్చారు. జాతర కమిటీ వారు ఒక్కోచోట ఒక్కో ఆకారంలో అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించారు. ఈ అలంకరణలు భక్తులకు కనువిందు చేశాయి. అమ్మవార్లు కొలువు దీరిన చోట చలువ పందిళ్లు వేశారు. ఈ ప్రాంతాలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో అమ్మవార్లు దేదీప్యమానమై వెలిగి పోయారు. అంతకుమునుపు అమ్మవార్ల ఉత్సవమూర్తులు సర్వాలంకార భూషితులై శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ముత్యాలమ్మగుడివీధిలో ఉన్న ఏడుగంగమ్మల అమ్మవారికి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ అమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడుగురు అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ముసుగు తొలగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అక్కడ నుంచి ఏడుగురు అమ్మవారు ఒకరి వెనుక మరొకరు అనుసరిస్తూ పెండ్లిమండపం వరకు ఊరేగింపు జరిగింది. శ్రీకాళహస్తి వాసులే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు జాతర ఊరేగింపులో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. కొందరు భక్తులు కుంభం నైవేద్యంగా సమర్పించి... వేట పొంగళ్లు అర్పించి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. పెండ్లిమండపం నుంచి ఎక్కడి అమ్మవారు అక్కడకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఉదయం 9గంటల సమయంలో తమ ప్రాంతాల్లో అమ్మవారు కొలువు తీరారు. అక్కడ వందలాది మంధి భక్తులు అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల అనంతరం రాత్రి మళ్లీ ఏడుగురు అమ్మవారు ముత్యాలమ్మ గుడివీధిలోని ఏడుగంగల ఆలయం వద్దకు ఊరేగింపుగా చేరుకున్నారు. అక్కడ అమ్మవారి ఉత్సవమూర్తులకు ఒక్కొక్కరికి వరుసగా ప్రత్యేక పూజలతో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనంతో ఏడుగంగమ్మల జాతర ముగిసింది. కాగా జాతర సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాతరలో పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

జాతరకు భారీ బందోబస్తు: శ్రీకాళహస్తిలో ఏడుగంగల జాతరను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు రోజులు ముందుగానే పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ఎస్పీఎఫ్ బలగాలకు బందోబస్తు విధులు కేటాయించారు. అమ్మవార్ల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచారు. గతంలో గొడవలు చేసిన వారిపై నిఘా ఉంచి ముందుగానే వారికి హెచ్చరికలు చేశారు. భారీ శబ్దాలు చేసే డ్రమ్ములు, డీజే సౌండ్లు నిషేధించారు. ఈ బందోబస్తు ఏర్పాట్లను శ్రీకాళహస్తి డీయస్పీ ధర్మవరపు విశ్వనాథ్, ఒకటవ పట్టణ సీఐ అంజూయాదవ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

ట్రాఫిక్ మళ్లింపు : శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను పురస్కరించుకుని పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి గురువారం వేకువ జాము వరకు బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించ లేదు. ఈ వాహనాలను బైపాస్ గుండా దారి మళ్లించారు. అమ్మవార్లు కొలువుదీరిన వీధుల్లోకి ఆటోలను సైతం నిషేధించారు. శాంతిభద్రతలకు పట్టణ వాసులు కూడా సహకరించారు. పోలీసుల ముందు జాగ్రత్తతో ఏడుగంగమ్మల జాతర ప్రశాంతంగా ముగిసింది.

వీఆర్వోల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: దీర్ఘ కాలికంగా ఉన్న తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలువు మేరకు బుధవారం భోజన విరామ సమయంలో శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం నేతలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోలపై విపరీతమైన పని ఒత్తిడి పెంచుతోందన్నారు. పని ఒత్తిడి కారణంగా చని పోయిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు న్యాయం చేయాల న్నారు. వారి కుటుంబ సభ్యులకు వెంటనే రూ.25 లక్షలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు 658 జీవో ప్రకారం వెంటనే ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్వోలు చనిపోతే వారి కుటుం బ సభ్యులకు ఇప్పటివరకు కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదన్నారు. చనిపోయినవారి కుటుంబ సభ్యులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు వెంటనే కల్పించాలని డిమాండు చేశారు. పోలార్ పేరుతో వీఆర్వోలు పెట్టిన ఖర్చులు వెంటనే చెల్లించాలని వారు కోరారు. సర్వేకు సంబంధించి దీర్ఘ కాలిక ప్రణాళిక ఉండాలన్నారు. రీసర్వేకు సంబంధించి 100 రోజులనే నిబంధనను సడలించి వీఆర్వోలపై ఒత్తిడి లేకుండా చేయాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం వీఆర్ఏ నుంచి గ్రేడ్-2 వీఆర్వోలు గా పనిచేస్తున్న 3,795 మంది గ్రామ రెవెన్యూ అధికారులుకు వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేసి పే స్కేల్ అమలు చేయాలని కోరారు. గ్రామ,వార్డు సచివాలయలలో నూటికి 90 శాతం రెవిన్యూకు సంబంధించి సర్వీసులు వీఆర్వోలు చేస్తున్నారని...వారికి కావలసిన కంప్యూటర్, స్టేషనరీ ఇవ్వాలని కోరారు. వీఆర్వోలకు రీసర్వే తో పాటు రెగ్యులర్ రెవెన్యూ సర్వీసులు వున్నందున పని ఒత్తిడి తగ్గించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే వీఆర్వోలు విధులు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. సెలవు రోజుల లో పండగ రోజుల్లో వీఆర్వోలకు విధులు చెప్పకుండా అధికారులకు తగు ఆదేశాలు వెంటనే జారీ చేయాలన్నారు. జిల్లా, డివిజన్ కేంద్రాల్లో జరిగే మీటింగ్ లకు వీఆర్వోలకు మినహాయింపు ఇచ్చి తగు సమాచారం తహసీల్దారు ద్వారా మండల కేంద్రాల్లోనే మీటింగ్ లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైసు మిల్లులు దగ్గర సమయంతో సంబంధం లేకుండా పనిచేస్తున్న వీఆర్వోలకు కస్టోడియన్ ఆఫీసర్ విధులు నుంచి తప్పించాలన్నారు. ఇతర శాఖల పని నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను అర్హులైన వీఆర్ఎలతో వెంటనే భర్తీ చేయాలని డిమాండు చేశారు. అనంతరం శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనాబేగంకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ స్వామి, డివిజనల్ అధ్యక్షులు బాలమురళీకృష్ణ, మండల అధ్యక్షులు మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హానికరమైన మసాల పప్పు అమ్మినందుకు ఆరు నెలలు జైలు శిక్ష

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: హానికరమైన మసాల పప్పు వినియోగదారులకు విక్రయించినందుకు జెన్నీ అనే వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ శ్రీకాళహస్తి ఒకటవ అదనపు జిల్లా మేజిస్ట్రేటు నరేంద్రరెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. తిరుపతి ఫుడ్ ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీశ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగకు చెందిన జెన్నీ అనే వ్యాపారి ఓ స్వీటు స్టాల్ నిర్వహిస్తూ ఉండేవాడు. ఈ దుకాణంపై 2018లో తిరుపతి ఫుడ్ ఇన్స్ పెక్టరు జగదీష్ ఆకస్మికదాడులు నిర్వహించారు. ఆ దుకాణంలో హానికరమైన మసాలా పప్పు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై జగదీష్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శ్రీకాళహస్తి న్యాయస్థానంలో విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జయశేఖర్ వాదించారు. నేరం రుజువు కావడంతో దుకాణదారుడు జెన్నీకి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.

సిపిఐ, అనుబంధ సంఘాలచే తుఫాన్ బాధితులకు బియ్యం, పాలు, బ్రెడ్స్ పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మాండోస్ తుఫాన్ బాధి తులకు బియ్యం, పాలు, బ్రెడ్స్ లను సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు, స్థానిక డిఎస్పి విశ్వ నాథం విచ్చేశారు. మాండోస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పట్టణ ంలోని గిరి జనులకు డిఎస్పి విశ్వనాథం చేతులు మీదుగా బియ్యం, పాలు, బ్రెడ్స్ పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సిపిఐ పార్టీ, తమ అనుబంధ సంఘాలు ప్రజాసమస్యలపై ఉద్యమాలే కాకుండా నియోజ కవర్గంలో సామాజిక కార్యక్రమాలు చేయడంలో ముందుండి నిరు పేదలను ఆదుకోవడం ఎంతో సంతోషం అన్నారు ఈ లాంటి కార్యక్రమాలకు యువత ముందుకు రావాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, రొద్ద. గోపి, మణికంఠ, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి సంగనపల్లి సురేష్, మునిరాజా మహిళా సంఘం నాయకులు ప్రేమ, శాంతి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుఫానుతో దెబ్బతిన్న పంటలు పరిశీలన

విశాలాంధ్ర -తొట్టంబేడు: మాండోస్ తుఫానుతో దెబ్బతిన్న పంటలను బుధవారం తొట్టంబేడు మండల వ్యవసాయశాఖ అధికారి సురేంద్రరెడ్డి పరిశీలించారు. మండలంలోని పెద్దకనపర్తి, చిన్నకనపర్తి, చిన్నసింగమాల, పొయ్య, మామిడ ిగుంట గ్రామాల్లో ఈయన పర్యటించారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులతో సురేంద్రరెడ్డి మాట్లాడారు. పంట నష్టం వివరాలు అడిగి తెలుసుక న్నారు. బాధిత రైతులు తమ వివరాలను సమీప రైతు భరోసా కేంద్రంలో అంద జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం



విశాలాంధ్ర - గూడూరు : శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు మయూరి స్వీట్స్ అండ్ బేకరి, వనజా కృష్ణ కల్యాణ మండపం అధినేత, రొటేరియన్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) ఆధ్వర్యంలో గుదూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న మెప్మా, మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహంలోని నిరాశ్రయులకు బుధవారం భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు ,మా అమ్మ దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ అండ్ బేకరీ, వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం గౌరవాధ్యక్షులు ఫేమస్ ఇబ్రహీం, మస్తాన్, కేర్ టేకర్ రమేష్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఏర్పేడు : మండలం పాతవీరాపురం గ్రామానికి చెందిన గజేంద్ర (సుమారు 27 సంవత్సరాలు) పాతవీరాపురం గ్రామానికి గిరిజన కాలనీకి మధ్యలో రేకులు షెడ్డులో ఉరితాడుకు శవమై కనిపించాడు. పశువులు కట్టివేసే కొట్టం అదే గ్రామానికి చెందిన ఒకరిది. అందులో శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు పోలీసులకు సమాచారం అందించారు మృతి చెందడానికి వివరాలు తెలియలేదు అనుమానాస్పద మృతి గా గ్రామస్తులు భావించి పోలీసులకు పిర్యాదు చేసారు. భార్య కుసుమ(20) ,ఒక ఏడాది పాప ఉన్నారు.

2023-24 తిరుపతి జిల్లా క్రెడిట్ ప్లాన్ 14,362.14 కోట్లు

ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు బ్యాంకర్లు సహకరించాలి. జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత పథకాలకు ప్రభుత్వ ప్రవేటు బ్యాంకర్లు సహకరించాలని, బ్యాంకింగ్ సేవల లో మూడవ స్థానంలో ఉన్న మనం మొదటి స్థానానికి చేరుకునే విధంగా సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లా సలహాకమిటీ (డిసిసి)జిల్లాస్థాయి సమీక్షా కమిటీ(డిఎల్ఆర్సి) సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్య క్షతన సమన్వయంతో బ్యాంకర్లతో సంక్షేమ శాఖల అధికా రు లతో సమీక్ష నిర్వహించారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తరువాత మూడవ సమావేశం నిర్వహిస్తున్నామని బ్యాంకింగ్ సేవలలో జిల్లా మూడవ స్థానంలో వున్నా, ఇది కొన్ని బ్యాంకుల వల్లనే జరుగుతున్నదని అలా కాకుండా అన్ని ప్రాంతాలలో బ్యాంకర్లు సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథ కాలరుణాల మంజూరు వంటివి దృష్టి పెట్టగలిగితే అందుతున్న సబ్సిడీ వల్ల ఆర్థిక ఎదుగు దలతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. వ్యవసాయ రుణాల్లో 128 శాతం, ఎం.ఎస్. ఎం.ఇ.లో 91 శాతంగా వుందని వీటిలో పురోగతి వున్నా , విద్య రుణాలు 54 శాతం మాత్రమే వుందని విదేశీ విద్యకు కూడా ప్రాదాన్యతకల్పించి వందశాతం పూర్తికా వాలని సూచించారు. ముద్ర రుణాలు ప్రతి బ్రాంచ్ 2 అన్నది మంజూరు జరగాలని , పి.ఎం.ఇ .జి.పి. రుణాలు మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టగలిగితే ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రవేట్ బ్యాంకర్లు తప్పనిసరి 40 శాతం ప్రభుత్వ ప్రాదాన్యతా రంగాలకురుణాల మంజూరు వుండాలని అన్నారు. గూడూరు నందు టిడ్కో ఇళ్ళు అద్భుతంగా నిర్మాణాలు జరిగా యని 150 దరఖాస్తులు బ్యాంకర్ల వద్ద పెండింగ్ వున్నాయని, మీరు ఇవ్వనున్నది 3 నుండి 4 లక్షలు మాత్రమే నని మీరు స్వయంగా పరిశీలిస్తే అర్థమవుతుందని ఈ నెలఖారునకు మంజూరు కావాలని సూచించారు. జగనన్న గృహనిర్మాణాల లబ్ధిదారులకు సంఘాల సభ్యులకు రూ.35 వేలు మంజూరు చేశారని, సంఘాల్లో లేని సభ్యులకు కూడా రుణ మంజూరుకు సహకరించాలని సూచించారు. జిల్లా ప్రాతినిధ్య (యునియన్ బ్యాంక్)లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆర్. సుబాష్ జిల్లా అధికారులతో సమన్వయం బాగుందని అభినందిచారు.లీడ్ బ్యాంక్ కన్వీని యర్ వి.పూర్ణిమ వివరిస్తూ జిల్లాలోని బ్యాంకర్లు ఉద్యమ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయగలిగితే 100 శాతం ప్రగతి సాధ్యమని, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జిల్లలో బ్యాంకింగ్ సేవలు మరింత అందిచగలమని , బ్యాంకింగ్ లిటరసీ కార్యక్రమాల్లో పాల్గోన గలితే సైబర్ క్రైం నివారించి బ్యాంక్ అకౌంట్లు కు భద్రత వుంటుందని సూచించారు.2023-24 తిరుపతి జిల్లా క్రెడిట్ ప్లాన్ 14,362.14 కోట్లు బుక్ లేట్ నాబార్డ్ డి.డి.ఎం .సునీల్ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిస్కరించి జిల్లామొదటి క్రెడిట్ ప్లాన్అని ,గతసంవత్సర ప్రణాళిక అమలుతో పోల్చి సిద్దంచేసామని వివరిం చారు.క్రెడిట్ ప్లాన్ బీ వ్యవసాయ ఉత్పత్తి , మౌలిక వసతులకు,అనుబంధ రంగాలు, రూ.9185.36 కోట్లు ,ఎం. ఎస్. ఎం.ఇ.లకు రూ.2979.53కోట్లు ,ఎగుమ తులకు: రూ. 58.96 కోట్లు,విద్యారంగానికి రూ.158.10 కోట్లు, గృహనిర్మాణాలకు రూ.648.00కోట్లు , సామజిక వసతుల కల్పనకు రూ.34.96కోట్లు , సాంప్రదాయేతర విద్యుత్ : రూ. 25.04 కోట్లు , అనధికార అత్యవసర రుణాలు : రూ.1268. 18 కోట్లుగా మొత్తం రుణప్రణాళిక రూ. 1436 213.50 లక్షలుగా జిల్లా రుణ ప్రణాళిక ఆవిష్క రణ జరిగింది .ఈ కార్య క్రమంలో యూనియన్బ్యాంక్ ప్రాంతీయ అధికారి జి.రాంప్రసాద్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జయకు మార్ , ఇండియన్ బ్యాంక్ ఎజిఎం.రాజేష్, ఆంధ్రప్రగతి గ్రామీ ణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శైలేంద్ర, ప్రభు త్వప్రవేట్ బ్యాంక్ల ప్రతినిధులు ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహిళ పార్థివదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - తిరుపతి : వైద్యం చేయించుకుంటూ అనారోగ్య కారణంతో చనిపోయిన పేద మహిళకు భర్త ప్రసాద్ నలుగురు పిల్లల ఐశ్వర్య హర్షిత అరవింద్ అవినాష్లు ఏం చేయాలో తోచక దిక్కు తోచని పరిస్థితుల్లో రుయా హాస్పిటల్ వద్ద రోదిస్తున్న ఘటనను చూసిన సెక్యూరిటీ గార్డ్స్ దహన క్రియలు చేసే పరిస్థితి లేదని ఏడుస్తూ ఉండడంతో. సెక్యూరిటీ గార్డ్స్ గుర్తించి సూపర్వైజర్ మహేంద్ర ద్వారా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణకు సమాచారం అందివ్వడం జరిగింది. సమాచారం అందుకున్న నాయకులు రుయా చేరుకొని వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవడం జరిగింది. తిరుపతి గోవిందదామంలో. ఆమె అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఆ అంత్యక్రియలకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ఏఐటీయుసి భరించడం జరిగింది. అలాగే ఆ పిల్లల యోగక్షేమాలకు సంబంధించి చదువు సంధ్యలకు సంబంధించి వారికి ఒక దారి చూపెడతామని వారు ఉండడానికి ఇల్లు కూడా సమకూర్చి ఏఐటీయూసీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సెక్యూరిటీగార్డ్ సూపర్వైజర్ మహేంద్ర.. పురుషోత్తం. సునీల్ .ప్రకాష్ .మును. ప్రభాకర్ .వేళాయతం.జయప్రకాష్ .రూపాదేవి. వరలక్ష్మి .మీనా. తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలను పూడిక తీయడం వలన రైతులకు ప్రయోజనం

- ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర -ఏర్పేడు: మండలం లోని కొబాక పంచాయతిలో జరుగుతున్న పంటకాలువల పనిని తనిఖీ చేసి పంట కాలువలను పూడిక తీయడం వలన రైతులకు కాలువల పూడిక తీత ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు మిగులుతాయని తద్వారా పంట పొలాలకు నీరు సమృద్ధిగా అందుతుందని,అదనపు భూమి సాగులోకి వస్తుందని తెలియజేశారు. అనంతరము అంజిమేడు పంచాయతి లోని రోడుకి ఇరువైపుల చెట్లను పరిశీలించి చెట్లూ చుట్టూ కలువు తీసి పాదులు చేసి, చెట్ల ఎదుగుదలకు వర్మీ కంపోస్టు ఎరువు వేయడము వల్లన చెట్లూ ఏపుగా పెరిగి పెద్దవి అవుతాయని తెలియజేశారు ప్రతీ రోజూ 257రూపాయలు కూలీ పొందేటట్లు వేతన దారులు పనులూ చేయాలని కోరారు.అదేవిధంగా యాప్లో కూలీలు రెండు పూటలా పనులు చేస్తున్నపుడు అటెండెన్స్, పనులు వద్ద ఫోటోలు అప్లోడ్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు లకు సూచించారు అదే విధంగా కూలీలు ప్రతీ రోజూ పని చేసే దగ్గరికి జాబ్ కార్డులు తీసుకుని వచ్చి వివరాలు నమోదు చేయాలని, ప్రతీ పని దగ్గర వర్క్ సైట్ బోర్డులను ఏర్పాటు చేయాలని, వర్క్ ఫైల్స్ లో 14 అంశాలు 100% ఫైల్ లలో ఉండాలని, 7 రిజిస్టర్ లు 100% అప్డేట్ చేయాలని, ప్రతీ పంచాయతిలో కనీసము 3 గురు రైతుల వద్ద ఉపాధి హామీ పథకం ద్వార మునగ తోటలు సాగు చేయాలని ఆదేశించారు.

సృజనాత్మక వెలికి తీయడానికే సైన్స్ మేళాలు : జడ్పిటిసి

విశాలాంధ్ర- సత్యవేదు: విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే సైన్సు మేళ నిర్వహిస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేదు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రవి ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సైన్సు మేళాలో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రయోగాలు కూడా తప్పనిసరి అన్నారు.నేడు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న తరుణంలో సైంటిస్టుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వారి సత్తాను చాటాలన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారిని బావి సైంటిస్టులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నట్టు ఆమె గుర్తు చేశారు.ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ మేళాలు నిర్వహించడం ఇదే కారణమన్నారు. అంత మునుపు మండలంలోని అన్ని ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పలువురు పాల్గొని వివిధ ప్రయోగాలను ప్రదర్శనకు ఉంచారు.ఈ కార్యక్రమంలో సత్యవేదు గ్రామ సర్పంచ్ మంజుల రమేష్. ఎంపిటిసి ఇంద్రాణి,బాలుర గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,పలువురు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల జాతర సందర్భంగా స్థానిక పెళ్లి మండపం వద్ద వెలసి ఉన్న పొన్నాలమ్మ అమ్మవారి సన్నిధానంలో అమ్మవారి దర్శనార్థం వచ్చే వేలాది మంది భక్తులకు శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు బుధవారం అమ్మవారి ప్రసాదంగా అంబలను అన్నదానము శ్రీకృష్ణ చాటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు స్వర్ణ మూర్తి, పన్నీరుకుప్పం, శేఖర్, బాల గౌడ్ ,బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూదూరు : వైసీపీ యువ నాయుకులు యోగి సోదరి వివాహం ఇటీవల జరిగింది. బుధవారం ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు సైదాపురం మండలం రాజుపాలెం గ్రామానికి చేరుకుని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వారి వెంట యోగి, కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

చేనేత కార్మికులను వెంటనే ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు

విశాలాంధ్ర - గూదూరు : మాండూస్ తుపాన్ తో తీవ్రంగా నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నేతన్నలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ తో 15 రోజులపాటు భారీ వర్షాలు కురవడం వలన తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ లోని చెన్నూరు, విందూరు, వెంకటగిరి, బంగారుపేట, మార్లగుంట, జంగాలపల్లి, తదితర గ్రామాల్లో చేనేత కార్మికులు పనులు పూర్తిగా స్తంభించి పోయాయన్నారు. మగ్గం గుంటల్లోకి నీరు చేరి వారి ఇల్లు ఊట చేరి పనులు పూర్తిగా కోల్పోయారన్నారు. మగ్గం పైన ఉన్న పడుగు, పేక, నూలు, జరి ఇవన్నీ పూర్తిగా చెడిపోయాయన్నారు. ప్రభుత్వం స్పందించి ఒక్కో చేనేత కార్మిక కుటుంబానికి 50 కేజీల బియ్యం, 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఏఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంది వాసి నాగరాజు, గుర్రం. రమణయ్య, నారి. వెంకటప్పయ్య, నరసింహులు, ఆర్. శ్రీనివాసులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిలికామైన్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-కోట: కోట మండలం సిద్దవరం గ్రామంలో 10 హెక్టార్లలో సిలికామైన్ ఏర్పాటుకు శ్రీరామాంజనేయ మినరల్స్ వారు ప్రభుత్వ అనుమతులు కోరడంతో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది ఈ కార్యక్రమానికి తిరుపతి డిఆర్ఓ శ్రీనివాసరావు పొల్యూషన్ కంట్రోల్ ఈఈ రాజశేఖర్ హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో స్థానికులు నుండి పలు విజ్ఞప్తులు అందాయి అనుమతులు పొందిన సిలికా మైన్స్ వారు ఈ ప్రాంతంలో కాలుష్య నివారణకు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సిలికా వాహనాలు రాకపోకల ద్వారా రోడ్లు దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలన్నారు,స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



సమస్య పరిష్కారానికై ఎంపికి కేంద్ర మంత్రి ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్కు దక్షిణం వైపున ఉన్న యాక్సెస్ రోడ్డు ఇరుకైనది కావడంతో ప్రజలు వెస్ట్ రైల్వే స్టేషన్, ఎల్బీ నగర్, ఎస్వీ నగర్, మునిరెడ్డి నగర్, గాయత్రి నగర్ సమీపంలో నివసిస్తున్నవారు మరియు రైల్వే క్వార్టర్స్లో నివసిస్తున్న రైల్వే ఉద్యోగులు ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో తారకరామ స్టేడియం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్వీ ఇంజనీరింగ్ కళా శాల, ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ వెటర్నరీ కళాశాల, ఎస్వీ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మౌలిక సదుపాయాలతో కూడిన రహదారి అభివృద్ధి కోసం పశ్చిమ రైల్వే స్టేషన్కు ఉత్తరం వైపు రోడ్డు నిర్మాణం చేయాలనీ గతంలో పలుమార్లు రైల్వే అధికారులతో చర్చించిన ఎంపీ గురుమూర్తి నేడు ఈ సమస్యపై పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తగా అందుకు కేంద్ర రైల్వే శాఖా మాత్యులు అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ తన కార్యాలయంలో తనని కలిసి సమస్య గూర్చి వివరించాలని ఎంపీని కోరారు, రైల్వే అధికారులనుండి పూర్తి సమాచారం తెలుసుకొని ఈ సమస్యని పరిష్కరిస్తామని ఆయన సమాధానమిచ్చారు.

లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

వెలంపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి రూరల్ : అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దన్రెడ్డి ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం, వెలంపాడు గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. యువకులు బైక్ ర్యాలీ ద్వారా గజమాలతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు ఆదేశించారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడు నేడు కార్య క్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్కూల్ పిల్లలందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు ఎమ్మెల్యే చేశారు ఈ కార్యక్రమంలో రఘు నాయుడు, మనోహర్ రెడ్డి, విజయ్ కుమార్ నాయుడు, నరసింహులు రెడ్డి, రంగయ్య, చెంచయ్య, అనంత రాయల్, తేజ రెడ్డి,ప్రసాద్రెడ్డి, చెంచయ్య యాదవ్, వినోద్ కుమార్, శశి రాయల్, రామురెడ్డి,రాఘవరెడ్డి, చెంచయ్యనాయుడు, చంద్రశేఖర్నాయుడు, ఎంపిడిఓ ప్రేమ కుమార్, మండలాధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళలసంరక్షణ, అక్రమరవాణా నిర్మూలనకు అందరూ సహకరించాలి

- పారా లీగల్ వాలంటరీలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహిళల సంరక్షణకు, మహిళలు అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పారా లీగల్ వాలంటరీలు కోరారు. శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి ఎస్టి కాలనీలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటరీ మాట్లాడుతూ మహిళా సంరక్షణ, మహిళలు అక్రమ రవాణా నిర్మూలి ంచడంపై ప్రతి ఒక్కరూ సహకరించాలని, అలాగే మీ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యముగా చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు న్యాయ సహకారం ఉచితముగా అందిస్తామని చెప్పారు. మీ ఊరిలో ఏ సమస్య వున్నా మాకు తెలపండి అన్నారు. అలాగే మీ చుట్టుపక్కన ప్రతి ఒక్కరు దిశా యాప్ను ఉపయోగించి సమస్య తెలిపితే, సమస్య ఉన్న చోట తక్షణమే పోలీసులు అందుబాటులోకి వచ్చి మీ సమస్యను తీర్చుటకు ప్రయత్నిస్తారని చెప్పారు. అలాగే న్యాయ సలహాలకు 15100 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని కోరారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని వెంకటగిరి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ తు లచ్చన్న విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర గౌడ్ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం స్థానిక జడ్పీ బంగ్లా ఎదురుగాస్వర్ణముఖీ నది సమీపంలో శ్రీ బాలాజి తిరుపతిజిల్లా గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహము తెలంగాణా రాష్ట్ర గౌడ్ సంఘము అధ్యక్షు లు పల్లి లక్షణ్ గౌడ్ విచ్చేసి ఫల పుష్పాలతో నివాళులు అర్పించారు. తిరుకాల పురుషోత్తం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబెర్ భర్త అంతటి గోపీ గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్, లీగల్ అడ్వైజర్ తిరుపతి జిల్లా సెక్రెటరీ గోపాల్ గౌడ్,ట్రెజరంా వేణుగౌడ్, శ్రీకాళహస్తిగౌడ్సంఘముఅధ్యక్షులుశ్రీరాములుగౌడ్,డాక్టర్ఎం.దీనదయాలుగౌడ్,హరికృష్ణగౌడ్,రవిగౌడ్, మెస్ అరగుంట భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు

విశాలాంధ్ర - సత్యవేదు : సత్యవేదు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్టు స్థానిక పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సి పాల్ ఉషాదేవి పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి కల్ప నే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్కిల్హబ్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె చెప్పారు.ఇందులో బాగానే రాష్ట్ర నైపుణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్యవేదు పాలిటెక్నికల్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆపరేటర్,అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ రెండు కొత్త కోర్సులను ప్రారంభిస్తామన్నారు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన అభ్యర్థులు అర్హుల న్నారు. వీరికి ఉచిత బస్ పాసు సౌకర్యం కూడా ఉంటుం దన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే అభ్య ర్థులకు స్కిల్ ఇండియా సర్టిఫికెట్తో పాటు కంపెనీలలో ఉద్యోగం కూడా ఇప్పిస్తామని ఆమె తెలి పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల న్నారు.ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలు కోసం,రిజిస్ట్రేషన్ కోసం మొబైల్ నెంబరు 8121585857 సంప్రదించాలన్నారు.

శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి దాతృత్వం

విశాలాంధ్ర-కోట: కోట మండలం గూడలి పంచాయతీ ప్రకాశం కాలనీకి చెందిన కటికల నారాయణ గత కొన్ని సంవత్సరాలు నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు ఈ క్రమంలో సమాచారం అందుకున్న శ్రీ షిరిడి సాయి అక్షయసేవాసమితి ట్రస్ట్ చైర్మన్ అల్లం రమణయ్య బుధవారం బాధితుడికి 2000 రూపాయలు నగదు అందజేశారు అలాగే నెల్లూరుకు చెందిన ఓదాత ద్వారా ప్రతినెల వెయ్యి రూపాయలు మందుల ఖర్చులకు గాను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా డిఆర్వో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం వేళ్ళపాళెం గ్రామంలో శ్రీనివాస మినరల్స్ యాజమాన్యం సర్వే నంబర్ 256 లో 6.483 హెక్టార్లలో సిలికా ఖనిజం వెలికితీతకు గ్రామ స్తులనుండి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. డిఆర్వో మాట్లాడుతూ గ్రామసభలోని అభిప్రాయాలను రికార్డు చేసుకున్నామని ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇఇ రాజశే ఖర్, ఆర్ఐ చైతన్య, విఆర్వో రామచంద్రయ్య, ఎస్ఐ బి. గోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డిఎల్పిఓ రూపరాణి అకస్మికతనికి

విశాలాంధ్ర-ఎర్రవారిపాలెం : ఎర్రవారిపాలెం మండలంలో ఎర్రవారిపాలెం నెరబైలు పంచాయతీలలో డి ఎల్ పి ఓ (రూపరాణి)మాండస్ తుఫాన్ ప్రభావితం వల్ల శానిటేషన్ పైన మరియు సేవమిత్ర కు సంబందించిన రికార్డు లను ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. అలాగే రాబోవు రోజులలో కూడా వర్షలూ ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఈ వర్షా కాలం నందు త్రాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్త ను ప్రతి రోజు డంప్ చేయాలని,త్రాగు నీటి ట్యాంక్స్ రెగ్యులర్ గా సుబ్రచేయాలనీ, క్లోరినేషన్ రెగ్యులర్ గా చేపించాలని కార్యదర్సులను ఆదేశించారు. అలాగే జగనన్న భూ హక్కు కింద సేవా మిత్రా కు సంభందించిన అన్ని రికార్డులను తనిఖీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రూపరాణి , ఈఓ (పి ఆర్ - ఆర్ డి) మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.